# క్రీస్తునందు మృతులైన వారు

ప్రతివాడును తన తన వరుసలోనే బ్రదికింపబడును ( *1 Cor 15:23* )

*ప్రసంగి 7:1 - 2*

*1* సుగంధతైలముకంటె మంచి పేరు మేలు; ఒకని జన్మదినముకంటె మరణదినమే మేలు.

*2* విందు జరుగుచున్న యింటికి పోవుటకంటె ప్రలాపించుచున్నవారి యింటికి పోవుట మేలు;
ఏలయనగా మరణము అందరికినివచ్చును గనుక బ్రదుకువారు దానిని మనస్సున పెట్టుదురు.

- బ్రదుకువారు దానిని మనస్సున పెట్టుదురు.

*1Co 15:23 - 24*

*23* ప్రతివాడును తన తన వరుసలోనే బ్రదికింపబడును; ప్రథమ ఫలము క్రీస్తు; తరువాత క్రీస్తు
వచ్చినపుడు ఆయనవారు బ్రది కింపబడుదురు.

*24* అటుతరువాత ఆయన సమస్తమైన ఆధిపత్యమును, సమస్తమైన అధికారమును, బలమును
కొట్టివేసి తన తండ్రియైన దేవునికి రాజ్యము అప్పగించును; అప్పుడు అంతము వచ్చును.

## - వాక్యంలో మూడు పునరుద్ధానములు వున్నాయి.

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

## 1. ప్రధమ ఫలముల పునరుద్ధానము: - మగ శిశువు

- క్రీస్తు మధ్యకాశమునకు వచ్చి పరిపక్వత కలిగి ప్రభువు నందు నిద్రించిన వారిని మరియు అటువంటి జీవితం కలిగివున్న క్రైస్తవులను తనతో కొనిపోవును.

*Rev 14:4*

వీరు స్త్రీ సాంగత్యమున అపవిత్రులు కానివారును, స్త్రీ సాంగత్యము ఎరుగని వారునైయుండి, గొఱ్ఱపిల్ల ఎక్కడికి పోవునో అక్కడికెల్ల ఆయనను వెంబడింతురు; వీరు దేవుని కొరకును గొఱ్ఱపిల్లకొరకును ప్రథమఫలముగా ఉండుటకై మనుష్యులలోనుండి కొనబడినవారు.

## 2. రెండవ రాకడలోని పునరుద్ధానము

క్రీస్తు రెండవ రాకడలో అనగా తన పాదము ఒలీవల కొండను తాకు దినమున కలుగు పునరుద్ధానము.

*Rev 20:4-6*

అంతట సింహాసనములను చూచితిని; వాటిమీద ఆసీనులై యుండువారికి విమర్శచేయుటకు అధికారము ఇయ్యబడెను. మరియు క్రూరమృగమునకైనను దాని ప్రతిమకైనను నమస్కారముచేయక, తమ నొసళ్లయందు గాని చేతులయందు గాని దాని ముద్ర వేయించుకొనని వారిని, యేసు విషయమై తామిచ్చిన సాక్షము నిమిత్తము దేవుని వాక్యము నిమిత్తము శిరచ్ఛేదనము చేయబడిన వారి ఆత్మలను చూచితిని. వారు బ్రతికిన వారై , వెయ్యి సంవత్సరములు క్రీస్తుతోకూడ రాజ్యము చేసిరి.

5 ఆ వెయ్యి సంవత్సరములు గడచువరకు కడమ మృతులు బ్రదుక లేదు; ఇదియే మొదటి పునరుత్థానము.

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

*6* ఈ మొదటి పునరుత్థానములో పాలుగలవారు ధన్యులును పరిశుద్ధులునై యుందురు.
ఇట్టివారిమీద రెండవ మరణమునకు అధికారములేదు; వీరు దేవునికిని క్రీస్తుకును యాజకులై
క్రీస్తుతోకూడ వెయ్యి సంవత్సరములు రాజ్యము చేయుదురు.

*1Co 15:51-53*

ఇదిగో మీకు ఒక మర్మము తెలుపుచున్నాను; మన మందరము నిద్రించము గాని నిమిషములో,
ఒక రెప్ప పాటున, కడబూర మ్రోగగానే మనమందరము మార్పు పొందుదుము.

*52* బూర మ్రోగును; అప్పుడు మృతులు అక్షయులుగా లేపబడుదురు, మనము మార్పు
పొందుదుము.

*53* క్షయమైన యీ శరీరము అక్షయతను ధరించుకొనవలసి యున్నది; మర్త్యమైన యీ శరీరము
అమర్త్యతను ధరించు కొనవలసియున్నది.

# ప్రతి ఒక్కరు పునరుద్ధణములో వేరు వేరు మహిమ శరీరములను కలిగి వున్నారు

*1Cor 15:38 - 43*

అయితే దేవుడే తన చిత్తప్రకారము నీవు విత్తినదానికి శరీరము ఇచ్చును. మరియు ప్రతి
విత్తనమునకును దాని దాని శరీరము ఇచ్చుచున్నాడు. మాంసమంతయు ఒక విధమైనది కాదు.

*39* మనుష్య మాంసము వేరు, మృగమాంసము వేరు, పక్షి మాంసమువేరు, చేప మాంసము వేరు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

40 మరియు ఆకాశవస్తు రూపములు కలవు, భూవస్తురూపములు కలవు; ఆకాశ వస్తురూపముల మహిమ వేరు, భూవస్తురూపముల మహిమ వేరు.

41 సూర్యుని మహిమ వేరు, చంద్రుని మహిమవేరు, నక్షత్రముల మహిమ వేరు. మహిమనుబట్టి యొక నక్షత్రమునకును మరియొక నక్షత్రమునకును భేదముకలదు గదా

42 మృతుల పునరుత్థానమును ఆలాగే. శరీరము క్షయమైనదిగా విత్తబడి అక్షయమైనదిగా లేపబడును;

43 ఘనహీనమైనదిగా విత్తబడి మహిమగలదిగా లేపబడును; బలహీనమైనదిగా విత్తబడి, బలమైనదిగా లేపబడును;

3. మూడవది మరియు చివరి పునరుద్ధానము

*Rev 20:5*

ఆ వెయ్యి సంవత్సరములు గడచువరకు కడమ మృతులు బ్రదుక లేదు; ఇదియే మొదటి పునరుత్థానము.

దేవుని వెయ్యేళ్ళ పరిపాలన తరువాత ప్రతి ఒక్కరు మృతులలోనుంచి లేతురు.

*Daniel 12:2*

మరియు సమాధులలో నిద్రించు అనేకులు మేలుకొనెదరు; కొందరు నిత్యజీవము అనుభ వించుటకును, కొందరు నిందపాలగుటకును నిత్యముగా హేయులగుటకును మేలుకొందురు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

*Joh 5:28 – 29*

**దీనికి ఆశ్చర్యపడకుడి; ఒక కాలము వచ్చుచున్నది; ఆ కాలమున సమాధులలో నున్నవారందరు ఆయన శబ్దము విని మేలు చేసినవారు జీవ పునరుత్థానమున కును కీడు చేసినవారు తీర్పు పునరుత్థానమునకును బయటికి వచ్చెదరు.**

# శ్రేష్ఠమైన పునరుత్థానము

***Heb 11:35***

**స్త్రీలు మృతులైన తమ వారిని పునరుత్థానమువలన మరల పొందిరి. కొందరైతే మరి శ్రేష్ఠమైన పునరుత్థానము పొందగోరి విడుదల పొందనొల్లక యాతనపెట్టబడిరి.**

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.